'మద్దతు ధరకే చెరకు విక్రయిస్తాం'

మాట్లాడుతున్న చెరకు రైతులు

అశ్వారావుపేట టౌన్, నవంబర్ 24: తాము ఆరుగాలం కష్టించి పండించిన పంటను గిట్టుబాటు ధరకే విక్రయిస్తామని అశ్వారావుపేట చెరకు రైతులు స్పష్టం చేశారు. వారు శుక్రవారం అశ్వారావుపేటలో విలేకరులతో మాట్లాడారు. తమకే చెరకు తరలించిన చెప్పిన కల్లూరు షుగర్ ఫ్యాక్టరీ యాజమాన్యం.. ధర మాత్రం ఇతర ఫ్యాక్టరీలకంటే తక్కువగా ఇస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. రాజాపురం మధుకాన్ షుగర్స్ వారు తమ ఫ్యాక్టరీకి తరలించిన పంటకు టన్నుకు అదనంగా డబ్బు చెల్లిస్తున్నారని, రవాణా భత్యం కూడా ఇస్తున్నారని చెప్పారు. కల్లూరు షుగర్స్ వారు మాత్రం అదనంగా చెల్లించడం లేదని, రవాణా ఖర్చులు కూడా ఇవ్వడం లేదని అన్నారు. అందుకే, తమకు గిట్టుబాటు ధర ఇచ్చిన సంస్థకే పంటను అమ్ముతామని, అది తమ హక్కని స్పష్టం చేశారు. మధుకాన్ షుగర్స్‌కు పంటను తరలిస్తున్న లారీలను కల్లూరు దగ్గర అక్కడి ఫ్యాక్టరీ వారు అడ్డగించడం సరికాదని అన్నారు. చెరకు ఇబ్బందులపాలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. సమావేశంలో ముళ్ళపూడి శ్రీనివాసరావు, చిన్నంశెట్టి శ్రీను, మెట్ట తులసీరావు, కొత్త ప్రవీణ్, చిన్నంశెట్టి రాంబాబు, చిన్నంశెట్టి కామేష్, మూల నాగేంద్రరావు పాల్గొన్నారు.

శివాలయంలో అడిషనల్ కలెక్టర్ పూజలు

శివలింగాన్ని అభిషేకిస్తున్న అడిషనల్ కలెక్టర్

అశ్వారావుపేట టౌన్, నవంబర్ 24: పట్టణంలోని కోనేరు పురాతన శివాలయంలో శుక్రవారం తెల్లవారుజామున శివలింగాన్ని నియోజకవర్గ ఎన్నికల ప్రత్యేకాధికారి/అడిషనల్ కలెక్టర్ పి.రాంబాబు అభిషేకించి, పూజలు చేశారు. ఆయనకు అర్చకులు చల్ల బద్రీనాథ్ తీర్థ ప్రసాదాలు అందించారు.

తిరుపతమ్మ సమేత గోపయ్య కల్యాణోత్సం

కల్యాణం నిర్వహిస్తున్న పురోహితులు

అన్నపురెడ్డిపల్లి, నవంబర్ 24: కార్తీక మాసం క్షీరాబ్ది ద్వాదశి పర్వదినం పురస్కరించుకుని స్థానిక అంకమ్మ తల్లి ఆలయంలో తిరుపతమ్మ సమేత గోపయ్య స్వామి వారి కల్యాణ మహోత్సవాన్ని పురోహితులు శుక్రవారం నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో శివసత్తుల విన్యాసాలు, కూచిపూడి, భరత నాట్యాలు, కోలాటం.. భక్తులను ఆకట్టుకున్నాయి.

రాష్ట్రస్థాయి కరాటే పోటీలకు ఎంపిక

మధిరరూరల్, నవంబర్ 24: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఎస్‌జీఎఫ్) వారి ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి క్రీడలో పాల్గొనే ఉమ్మడి జిల్లా కరాటే జట్లను ఖమ్మంలోని సర్దార్ పటేల్ ఇండోర్ స్టేడియంలో అండర్-14, అండర్-17 సెలక్షన్స్ నిర్వహించారు. ఆత్కూరు గ్రామ సమీపంలో గల శ్రీనిధి పాఠశాలకు చెందిన పెరుమాళ్లపల్లి కిషన్‌రాజ్ అండర్-14లో 60 కేజీ విభాగంలో, పీ.వెంకటధనుశ్ అండర్-17లో 50 కేజీల విభాగంలో, మధుకర్‌రెడ్డి అండర్-17లో 38 కేజీ విభాగం ఎంపికయ్యారు. డిసెంబర్ 5 నుంచి నల్గొండ జిల్లాలో జరిగే అండర్ -14,17 విభాగాల్లో వీరు పాల్గొంటారు.

వాహన తనిఖీలు

బోనకల్లు, నవంబర్24: బోనకల్లు- మధిర క్రాస్‌రోడ్డు వద్ద శుక్రవారం వాహనాలను పోలీసులు క్షుణ్ణంగా పరిశీలించారు. డబ్బు, మద్యం వంటివి సరఫరా చేస్తే వాహనాలను సీజ్ చేస్తామనారు.

మాట్లాడుతున్న బండి పార్థసారథి రెడ్డి

హాజరైన నాయకులు, బూత్ కమిటీ సభ్యులు

మచ్చ లేని నేత మెచ్చా..

పోడు భూములకు పట్టాలు ఇప్పించారు

గిరిజనేతరులకు కూడా ఇప్పిస్తారు

అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

రాజ్యసభ సభ్యుడు బండి పార్థసారథి రెడ్డి

దమ్మపేట, నవంబర్ 24: ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు మచ్చ లేని నేత అని రాజ్యసభ సభ్యుడు బండి పార్థసారథి రెడ్డి అన్నారు. దమ్మపేటలో శుక్రవారం బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం (ఆత్మీయ స మ్మేళనం)లో ఆయన మాట్లాడుతూ.. అటువంటి నాయకుడిని, ఎమ్మెల్యేను మరోసారి గెలిపించాలని కోరారు. ప్రతి 100 మందికి ఓ చురుకైన కార్యకర్తను బూత్ కమిటీ సభ్యునిగా నియమించినట్లు చెప్పారు. వీరంతా ఇప్పటికే ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాలను, నియోజకవర్గ ప్రగతిని ప్రజలకు వివరించారని అన్నారు. నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో శ్రమించి మెచ్చా నాగేశ్వరరావును గెలిపిస్తే.. ఈ ప్రాంతం మరింత అభివృద్ధి సాధిస్తుందని అన్నారు. నియోజక్వర్గంలోని 25,000 మంది పోడు రైతులకు పట్టాలు ఇప్పించిన ఘనత మెచ్చాకే దక్కిందని అన్నారు. ఆయన గెలుపు ఖాయమైందని, మెజార్టీ కోసమే ప్రయత్నించాలని అన్నారు. పార్టీ నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జ్ ఉప్పల వెంకటరమణ, నాయకులు-ప్రజాప్రతినిధులు రావు జోగేశ్వరరావు, పైడి వెంకటేశ్వరరావు, దొడ్డాకుల రాజేశ్వరరావు, దొడ్డా రమేష్, ఉయ్యాల చిన్నవెంకటేశ్వరరావు, దారా యుగంధర్, యార్లగడ్డ బాబు, సోయం వీరభద్రం, పర్వతనేని రామకృష్ణ, గాజుబోయిన ఏసుబాబు, బెక్కం వెంకటేశ్వరరావు, జలగం వాసు, రావుల శ్రీనివాసరావు, రాయల నాగేశ్వరరావు, కోటగిరి పుల్లయ్య బాబు, బెక్కం వెంకటేశ్వరరావు, యార్లగడ్డ శ్రీను పాల్గొన్నారు.

అన్నపురెడ్డిపల్లి: పార్టీలో చేరిన వారికి కండువా కప్పి ఆహ్వానిస్తున్న మెచ్చా

దమ్మపేట: గంటా వెంకటేశ్వరరావుకు కండువా కప్పుతున్న మెచ్చా

అధిక నిధులు తెచ్చా..

సీఎం కేసీఆర్ పూర్తిగా సహకరించారు

ప్రజలకు సంక్షేమ ఫలాలు అందాయి

ఇంటింటికీ వెళ్లి ఈ విషయాలు చెప్పాలి

బీఆర్ఎస్ శ్రేణులతో మెచ్చా నాగేశ్వరరావు

అన్నపురెడ్డిపల్లి/దమ్మపేట, నవంబర్ 24: నియోజకవర్గ అభివృద్ధికి అత్యధిక నిధులు తెచ్చానని, అడిగిన వెంటనే వీటిని సీఎం కేసీఆర్ మంజూరు చేశారని, ప్రజలందరికీ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందాయని బీఆర్ఎస్ అభ్యర్థి మెచ్చా నాగేశ్వరరావు అన్నారు. ఈ విషయాలన్నింటిని ఇంటింటికీ వెళ్లి ప్రజలకు వివరించాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. అన్నపురెడ్డిపల్లి మండలం పెంట్లం ఉపసర్పంచ్ రామచంద్రరావు, కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు ముద్రగడ్డ వెంకటేశ్వర్లు, నాయకుడు మడకం వెంకటేశ్వర్లు, దమ్మపేట మండలం ముష్టిబండ ఎంపీటీసీ మాజీ సభ్యుడు గంటా వెంకటేశ్వరరావు శుక్రవారం మెచ్చా నాగేశ్వరరావు సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. దమ్మపేట మండలం తాటిసుబ్బన్నగూడెంలోని ఎమ్మెల్యే స్వగృహంలో జరిగిన ఈ కార్యక్రమంలో వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ పథకాలకు ఇతర పార్టీల నాయకులు ఆకర్షితులవుతున్నారని, అందుకే బీఆర్ఎస్‌లో చేరుతున్నారని చెప్పారు. సీఎం కేసీఆర్‌తోనే అభివృద్ధి సాధ్యమని అన్నారు. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలే బీఆర్ఎస్ గెలుపునకు బాటలు వేస్తున్నాయన్నారు. అత్యధిక మెజార్టీతో పార్టీ గెలుపునకు నాయకులు, కార్యకర్తలు సమష్టిగా శ్రమించాలని పిలుపునిచ్చారు. అన్నపురెడ్డిపల్లి మండల నాయకులు సడియం వెంకటేశ్వర్లు, చంటి, సతీష్, దమ్మపేట మండల నాయకులు బానోత్ పద్మావతి, భూక్యా ప్రసాద్ పాల్గొన్నారు.

మెచ్చా గెలుపు.. ప్రగతికి మలుపు

చండ్రుగొండ: తిప్పనపల్లి పంచాయతీలో ప్రచారం

అశ్వారావుపేట టౌన్: కోనేరు బజారులో ప్రచారం

అశ్వారావుపేట రూరల్: వినాయకపురంలో ప్రచారం

చండ్రుగొండ, నవంబర్ 24: మెచ్చా నాగేశ్వరరావు గెలుపు.. నియోజకవర్గ ప్రగతికి మరో మలుపు కావాలని బీఆర్ఎస్ నాయకులు-ప్రజాప్రతినిధులు అన్నారు. వారు శుక్రవారం మండలంలోని తిప్పనపల్లి పంచాయతీలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుపై ఓటేయాలని కోరారు. లంకా విజయలక్ష్మి, సయ్యద్ రసూల్, గాదె లింగయ్య, కళ్లెం వెంకటేశ్వర్లు, అంచ కృష్ణ, గుగులోత్ రమేష్, సుంకర రామారావు, సయ్యద్ హుస్సేన్, బాద్‌షా, గాలిబ్, జ్యోతి దర్గయ్య, అంచ సత్యనారాయణ, యాకూబ్ తదితరులు పాల్గొన్నారు.

అశ్వారావుపేట టౌన్, నవంబర్ 24: పట్టణంలోని కోనేరు వీధి, పేటమాలపల్లి, పేరాయగూడెంలో బీఆర్ఎస్ నాయకులు-ప్రజాప్రతినిధులు శుక్రవారం ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. పార్టీ మ్యానిఫెస్టో కరపత్రాలను

అశ్వారావుపేట: ఓట్లు అభ్యర్థిస్తున్న నాయకులు

పంచారు. జల్లిపల్లి శ్రీరామ్మూర్తి, సంకా ప్రసాద్, తాడేపల్లి రవి, యూఎస్ ప్రకాష్, సత్యవరపు సంపూర్ణ, చిప్పనపల్లి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

అశ్వారావుపేట, నవంబర్ 24: మండలంలోని పేరాయిగూడెం పంచాయతీలో నాయకులు శుక్రవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వ అభివృద్ధి-సంక్షేమ పథకాలను, నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి పనులను వివరించారు. చిప్పనపల్లి బజారయ్య, జుజ్జువరకు శ్రీరామ్మూర్తి, ఆనంద్, హరికృష్ణ, చిప్పనపల్లి శ్రీను, సుజాత, దిలీప్, రాంబాబు, సర్వేశ్వరరావు, నాని బాబు, ఏలేటి పార్వతి, రవి, వెంకన్నబాబు, ప్రేమ్ కుమార్, వెంకట్రావు, అనిల్, సాయి తేజ పాల్గొన్నారు.

అశ్వారావుపేట రూరల్, నవంబర్ 24: మండలంలోని వినాయకపురం, పాపిడిగూడెం, గుమ్మడవల్లి, అనంతారం, గాండ్లగూడెం, నారాయణపురం గ్రామాల్లో నాయకులు శుక్రవారం ప్రచారం నిర్వహించారు. నాయకులు బిర్రం వెంకటేశ్వరరావు, ఆళ్ల రాంబాబు, మారుతి లలిత, ఉప్పల సతీష్, లోకం సాంబశివరావు, రాజశేఖర్ నాయుడు, మారుతి సత్యనారాయణ, బిర్రం ఉదయ్, జక్కుల నాగేశ్వరరావు పాల్గొన్నారు.